# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 339 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.09.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆద్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది




**ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

ములుగు జిల్లా లో నిన్న కురిసిన వర్షానికి నష్టపోయిన రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని కలెక్టర్ ను ఆదేశించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తడిచిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మండలాల వారికి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో అధికారులతో పర్యటించి రైతులకు అండగా ఉండాలి నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క అన్నారు

# స్కూల్లో అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్

## చేతులు, కాళ్ళకు గాయాలు. ఆసుపత్రిలో చికిత్స

## మన్యంలో పర్యటన ముగిసిన తరవాత పవన్ కల్యాణ్ సింగపూర్ పయనం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నాడు. మార్క్ శంకర్ చదువుకుంటున్న స్కూల్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. అదే విధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడు. మార్క్ శంకర్ ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ కి ఈ విషయం తెలిసింది. పర్యటన నిలుపుదల చేసి సింగపూర్ వెళ్లాలని అధికారులు, నాయకులు సూచించారు. 'అరకు సమీపంలోని కురిడి గ్రామం సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు నిన్న మాట ఇచ్చానని కాబట్టి ఆ గ్రామం వెళ్ళి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకొంటాన'ని పవన్ కల్యాణ్, స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు



ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు. మన్యంలో పర్యటన ముగించుకొని పవన్ కల్యాణ్ విశాఖ చేరుకుంటారు. అక్కడి నుంచి సింగపూర్ వెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మరో ఉత్సవానికి అయోధ్య ముస్తాబు

అయోధ్య/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8 అయోధ్య ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య లోగల రామాలయం మరో ఉత్సవానికి సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమం మే నెలలో జరగనున్నదని తెలుస్తోంది. 2024, జనవరి 22న జరిగిన బాలరాముని ప్రాణప్రతిష్ఠ తరువాత ఇప్పుడు మందిర నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. మే నెలలో ఆలయంలోని మరికొన్ని విగ్రహాల ప్రతిష్ఠాపన జరగనుంది. రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధికారులు త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం మందిర నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి . ఈ పనులు 2025 చివరి నాటికి పూర్తి కావచ్చని అంచనా. మే నెలలో అయోధ్యలో జరిగే ప్రతిష్ఠాపన కార్యక్రమంతో దేశవ్యాప్తంగా అయోధ్యపైకి మరోమారు అందరి దృష్టి మరలనుంది. 2024, జనవరి 22న రామాలయంలోని గర్భగుడిలో బాలరాముణ్ణి ప్రతిష్ఠింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్



భగవత్‌తో పాటు దాదాపు 7,000 మంది ప్రముఖులు పాల్గొన్నారు. రామ మందిరం మూడు అంతస్తులతో నిర్మితమవుతోంది. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ పూర్తయింది. మిగిలిన అంతస్తులతో పాటు శిఖర నిర్మాణం కొనసాగుతోంది. ఇవి కొనసాగుతుండగానే మే నెలలో ఆలయ సముదాయంలోని ఇతర దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన జరగనుంది. దశావతారం, శేషావతారం, నిషాదరాజు, శబరి, అహల్య, తులసీదాస్ తదితర మహనీయులకు సంబంధించిన 18 నూతన మందిరాల నిర్మాణం కొనసాగుతున్నదని ట్రస్ట్ పేర్కొంది. మే నెలలో జరిగే కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు అయోధ్యకు తరలివస్తారని ట్రస్ట్ భావిస్తోంది. రామాలయంలో బాలరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించిన అనంతరం ఆలయానికి రోజుకు సగటున లక్షమంది వరకూ భక్తులు వస్తున్నారు. కాగా మే నెలలో జరిగే విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకావచ్చిన సమాచారం. ఈ కార్యక్రమం కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, తాత్కాలిక టెంట్ సిటీలను సిద్ధం చేస్తోంది.

# తెలంగాణలో 10 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 10 నుంచి స్లాట్ బుకింగ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

హైదరాబాద్: తెలంగాణలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఏప్రిల్ 10 నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తొలుత ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. స్లాట్ బుకింగ్‌తో 10 – 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు.

# ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్.. కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్ :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు.

# అమల్లోకి వచ్చిన వక్ఫ్ చట్టం ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల





**న్యూఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

న్యూఢిల్లీపార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఈరోజు (ఏప్రిల్ 8) నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు–2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288–232, రాజ్యసభలో 128–95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది.










## ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేదే మా ధ్యేయం: కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ

మేడ్చల్ జిల్లా : కుషాయిగూడ రహదారి పైన అక్సీజన్ పీల్చుకొని విశవాయువు వొదిలే చెట్లు మరి అదే వాయువు పీల్చుకున్న ప్రజల ఆరోగ్యాలపై చెడు ప్రభావం చూపే కోనో కార్పస్ చెట్లను తొలగించమని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ డి సి జగన్ కు వినతిపత్రం ఇచ్చరు. ఇచ్చిన వెంటనే డి సి వారి సిబ్బందితో మొత్తం చెట్లను తొలగించరు. మేము వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించినందుకు డి సి జగన్ కి మరియు వారి సిబ్బందికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా కోనో కార్పస్ చెట్లను తొలగించిన స్థలంలో మంచి అక్సీజన్ ఇచ్చే రాగి లేక యాప చెట్ల లాంటివి నాటవలసిందిగా కోరారు. కోనో కార్పస్ చెట్లను తొలగింపును పరిశీలించిన కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, పండాల గణేష్ గౌడ్, చల్లా వెంకటేష్,ల్ సి టీ రాజు ముదిరాజ్, నల్లచెరువుల జనార్దన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శివానందపూరి కాలనీలో అంగరంగ వైభోగంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం




నివాస్ న్యూస్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ మేడ్చల్ జిల్లా : శ్రీరామ నవమి పురస్కరించుకొని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి లో గల శివానందపూరి కాలనీలో గల శ్రీ కనక దుర్గా దేవి ఆలయం లో "శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో అనేక జంటలు కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కళ్యాణం ను శ్రీ సతీష్ శర్మ మరియు శ్రీ బాలాజీ శర్మ పంతుళ్ళ సారధ్యం లో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ కల్యాణ కార్యక్రమం లో దాదాపు వెయ్యి మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. కళ్యాణం తదుపరి దేవాలయ కమిటీ ఆధ్వర్యం లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం షద్రుచులచే ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మరియు నాగారం మున్సిపాలిటీ కి చెందిన చైర్మన్ లు,వైస్ ఛైర్మన్ లు ఇతర ప్రముఖులు. మరియు కాలని వాసులు పాల్గొన్నారు. స్వామి కళ్యాణానికి వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ కనక దుర్గా దేవి ఆలయ కమిటీ అభినందనలు తెలిపారు.

## సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం



నివాస్ న్యూస్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం మేడ్చల్ జిల్లా : నాగారం మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న సన్నబియ్యం లబ్ధిదారులు రాగుల లక్ష్మి, గడ్డం కళమ్మ, వంగపల్లి మమత,ఆరుట్ల స్వాతి ఇంటి వద్ద భోజనం చేసిన కాంగ్రెస్ నాయకులు. ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పై వారి అభిప్రాయం అడిగి తెలుసుకున్నరు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి సన్న బియ్యం పంపిణీ చేపట్టడం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికె సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్,మాజీ ఎంపిటిసి పంగ ముత్యాలు,మాజీ కౌన్సిలర్లు పంగ హరి బాబు,మాదిరెడ్డి వెంకటరెడ్డి,సూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డ్ నెంబర్ కిల్లర్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్ రెడ్డి,అన్నంరాజు సురేష్,బీసీ సెల్ అధ్యక్షులు రాంగోని శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ సంతోష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ర్యాల్య సన్నీ యాదవ్,కే రవి మనోహర్ చెల్లా,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కంపుకొడుతున్న దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఇంపుగా నిద్రపోతున్న అధికారులు




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ మున్సిపల్ బండ్లగూడ వామ్మో.. చెత్త..! భరించలేని దుర్వాసన మేడ్చల్ జిల్లా: కీసర: ఎటుచూసినా చెత్త చెదారం... మరోవైపు దుర్గంధం.. ఇదీ దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ పరిసరాల్లో నెలకొన్న దుస్థితి. బండ్లగూడ గ్రామశివారులో ఎక్కడ పడితే అక్కడ చెత్త దర్శనం ఏస్తుంది.కుళ్లిన వెర్థలు, కోళ్ల వెర్థలు, చేపల వెర్థలు, చచ్చిన కాలేబరాలు చెత్త దగ్గర దర్శనం ఇస్తున్నాయి. ఈ చెత్త ద్వారా వచ్చే దుర్వాసనకు పక్కనే ఉన్న కాలనీవాసులకు చాలా ఇబ్బందిగా మారింది. దుర్గంధం వల్ల కాలనీలో ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు విష జ్వరాలు బారినపడి బాధపడుతున్నారని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఇది ఇలానే కొనసాగితే కాలనీవాసుల అందరూ కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకుని డంపింగ్ యార్డ్ తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## గౌడ కులస్తులకు న్యాయం చేయాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.తెలంగాణ గౌడ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్... ఆదివారం రోజు నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై,గౌడ మహిళలపై వీడీసీ(విలేజ్ డెవలప్మెంట్ కమిటీ) సాంఘిక బహిష్కరణ చేయడం హేయమైన చర్య అని తక్షణమే దుండగులను శిక్షించి గౌడ కులస్తులకు న్యాయం చేయాలని తెలంగాణ గౌడ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంకా గ్రామాలలో విడిసి కమిటీల పేరిట ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆటవిక న్యాయాన్ని చలాయిస్తూ గ్రామ గౌడ కులస్తులపై,బడుగు బలహీన వర్గాల ప్రజలపై అక్రమ వసూళ్లకు పాల్పడుతూ డబ్బులు ఇయ్యని వారిని సాంఘిక బహిష్కరణకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వీడిసి కమిటీలను అధికారికంగా నిషేధించాలని విడిసి కమిటీల పై పీడీ యాక్ట్ కింద నాన్ బెలేబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై,గౌడ మహిళలపై సాంఘిక బహిష్కరణకు గురిచేసి రామాలయం టెంపుల్ లోకి రాకుండా అడ్డుకున్న పంతులు పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై ఏఐవైఎఫ్ నిరసన




నివాస న్యూస్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి. కుతుబ్ ఆరోపించారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని నాలుగో వార్డులో ఏఐవైఎఫ్ కార్యకర్తలతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూతురు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల పాలిట శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ పై రెండు రూపాయల సుంకం విధించడానికి ఆయన వ్యతిరేకించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని దేశంలో సామాన్య ప్రజలకు పెంచిన ధరలతో చుక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. నిత్యం పేదలవాడే గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వానికి తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అనురాగ్, మార్టిన్, విజయ్, ఆదర్శ్, పార్తు, విశాల్, నితిన్ పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లిస్తేనే క్లాసు రూమ్ లోకి - లేదంటే కాళి రూమ్ లోకి ఇదే జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ నిర్వహకం





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ మండలంలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్లో తీవ్ర గోప్యంగా చోటుచేసుకున్న ఘటనపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు చెల్లించలేదనే కారణంతో 4వ తరగతిలో చదువుతున్న నలుగురు విద్యార్థులను స్కూల్ సిబ్బంది క్లాసు రూమ్ లోకి అనుమతించని ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే, విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ మొత్తం లక్ష ముప్పై వేల రూపాయల ఫీజులో లక్ష రూపాయలు ఇప్పటికే చెల్లించినప్పటికీ, మిగతా మొత్తం చెల్లించలేదని సిబ్బంది పిల్లలను లైబ్రరీ గదిలో ఉంచి మానసికంగా వేధించినట్టు ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా స్కూలు ఫీజుల కొరకు తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు ఫీజు చెల్లింపుల కోసం పదేపదే ఫోన్ కాల్స్ చేయడము మరియు మెసేజ్ లు పంపించడం అదేవిధంగా లేట్ ఫీజు అంటూ అదనంగా డబ్బులు వసూలు చేయడం లాంటివి జరుగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా, సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు




సమాచారం. ఫీజు పూర్తిగా చెల్లించకపోతే విద్యార్థులను క్లాసులకు అనుమతించబోమని వారు స్పష్టం చేసినట్లు తల్లిదండ్రులు చెప్పారు. ఈ వ్యవహారం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే విధంగా వ్యవహరిస్తోన్న పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## దొంగలించలేనిది చదువు ఒక్కటే. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం క్రిష్ణా మండలం గుడేబల్లుర్ గ్రామంలో మార్గదర్శి పాఠశాల వారి వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థులకు వారి తల్లితండ్రులు ఏదైనా ఇస్తున్నామంటే అది కేవలం సంస్కార మైన విద్య మాత్రమే అలాంటి విద్యను అందించినప్పుడే విద్యార్థులకు ఒక మంచి జీవితాన్ని అందించినట్టు అని అన్నారు మనం మన వారసుల కోసం ఎంత సంపాదించినా ఎన్ని డబ్బులు ఉన్నా ఎన్ని ఆస్తులు ఉన్నా అవి కబ్జా గురికావచ్చు, దొంగలపాలుకావచ్చు కానీ దొంగలించలేనిది విద్య ఒక్కటే కాబట్టి అలాంటి విద్యను మన రేపటి తరానికీ అందించాలని ఎమ్మెల్యే అన్నారు ఇట్టి




కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి నర్సింహులు,కోళ్ళ వెంకటేష్, రాజప్ప గౌడ, ఆనంద్ గౌడ్, కన్సి సురేష్, క్రిష్ణ మూర్తి, లక్ష్మణ్ సింగ్, శంకర్ లింగం, కుస్సీ నాగేందర్,ఓబ్లేష్ కల్లూరి హన్మంతు, వాకిటి శ్యామ్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీ పై సమీక్ష సమావేశం

నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ వేణుగోపాల్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్,డిఎస్పీ రామ్మోహన్, ఫుడ్ సేఫ్టీ డెసిగ్నేటెడ్ ఆఫీసర్ డా.వి. మధు వరుణ్,కె.ఉషా రాణి మరియు నాగ బండి రమేష్ ఆదేశాల మేరకు వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యాం కుమార్, ఎస్.సంపత్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆహార భద్రతను మెరుగు పర్చడం, నాణ్యతను పెంపొందించడమే




లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాడిన వంట నూనెను కలెక్షన్ పాయింట్ల ద్వారా సేకరించి బయోగ్యాస్ ఉత్పత్తికి వినియోగించాలని సూచించారు.ఫుడ్ పాయిజనింగ్ నివారణ, అత్యవసర వైద్య సేవల ప్రాధాన్యతపై స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులకు అందించారు.చిన్నా మధ్య తరహా ఆహార వ్యాపారులకు వర్తించే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యాం కుమార్ మాట్లాడుతూ, ఎండాకాలంలో చిన్న పిల్లలు ఎక్కువగా వినియోగించే ఐస్క్రీమ్,జ్యూస్ల తయారీకి ఉపయోగించే ఐస్గడ్డల భద్రతపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటినా విశ్వా మిత్ర చౌహాన్





నివాస్ న్యూస్ కొత్తగూడెం పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ సోమవారం నాడు కొత్తగూడెం రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్ వారి కార్యాలయ ఆవరణంలో యు డి సి సునీల్ తో కలిసి మామిడి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ను ఆయన అభినందించారు.

## ఈ 12 నుంచి పేరుపల్లిలో గురవమ్మ తల్లి జాతర

కారేపల్లి, ఏప్రిల్ 08 :నివాస్ న్యూస్ ప్రతినిధి ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీగురవమ్మ తల్లీ జాతర ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు ఘనంగా జరుగనుందని ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ.. జాతర అంగరంగ వైభవంగా శనివారం నుండి గురువారం వరకు జరుగుతుందన్నారు. 12వ తేదీ ఉదయం 7 గంటల నుండి నిత్యపూజలు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు పసుపు కుంకుమ పూజలు, 13వ తేదీన జల బిందెలు, 14వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అమ్మవారి కల్యాణం అనంతరం స్వామివార్ల ఊరేగింపు, 15వ తేదీన సాయంత్రం 6 గంటలకు పూల కప్పెర, 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు గ్రామ ప్రభలు, 17వ తేదీన ఉదయం 8 గంటల నుండి బోనాల సమర్పణతో జాతర ముగుస్తుందని తెలిపారు.

## బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేయాలి : జి.జ్యోతి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 08 :నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన బాలల సంరక్షణ కమిటీలను మరింత బలోపేతం చేయాలని ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారి జి. జ్యోతి అన్నారు. సమగ్ర బాలల పరిరక్షణ పథకం (ఐ సి పి ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో స్పెషలాఫీసర్ అధ్యక్షతన మండల స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో విధిగా బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు బాలల హక్కుల సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## విజయవాడలో పూర్తి స్థాయి పాస్ పోర్ట్ ఆఫీస్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

ఏపీ విజయవాడలో ఉన్న ప్రాంతీయ పాస్ పోర్ట్ ఆఫీస్ ఈరోజు నుంచి పూర్తి స్థాయిలో సేవలందించనుంది. ఈ మేరకు కేంద్ర సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ కొత్త ఆఫీసు మంగళవారం ( నేడు)ప్రారంభించనున్నారు! ఇన్నాళ్లూ పాస్ పోర్ట్ ముద్రణ, జారీ కోసం వైజాగ్ పాస్ పోర్ట్ ఆఫీస్ కి పంపిస్తున్నారు! ఇకపై విజయవాడ లోనూ ముద్రించనున్నారు. దీంతో పాస్ పోర్ట్ జారీ సమయం గణనీయంగాతగ్గనుంది. తప్పొప్పుల సవరణను కూడా ఇకపై 3 గంటల్లోనే పూర్తిచేయనున్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై అంతిరెడ్డి

**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

సూర్యాపేట జిల్లా ఏసీబీకి చిక్కిన చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి ఓ కేసు విషయంలో కొందరు వ్యక్తుల వద్ద నుండి లంచంగా ?15,000 డిమాండ్ 10,000 తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఎస్సై అంతిరెడ్డి ని పట్టుకున్న ఏసీబీ అధికారులు

## దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసులో నిందితులకు ఉరిశిక్ష




**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 08**

ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష ఖరారుచేసిన హైకోర్టు ఎన్ ఐ ఎ కోర్టు తీర్పును సమర్ధించిన హైకోర్టు 2016 డిసెంబర్‌లో ఉరిశిక్ష ఖరారు చేసిన ఎన్ ఐ ఎ కోర్టు దోషులు అసదుల్లా అక్తర్, రెహ్మాన్‌కు ఉరిశిక్ష దోషులు తహసీన్ అక్తర్, భక్తల్, అజాజ్‌కు ఉరిశిక్ష

## సజ్జనార్ కి రూ.8 కోట్లు చెల్లించిన బీఆర్ఎస్ పార్టీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై పార్టీ హైకమాండ్ దృష్టి సారించింది. ఈ క్రమంలో జనసమీకరణ దృష్టి సారించిన పార్టీ తాజాగా సభ తమకు 3వేల బస్సులు అద్దెకు కావాలని ఆర్టీసీని కోరింది. ఈ మేరకు ఇవాళ ఆర్టీసీ ఎం.డీ. సజ్జనార్ ను బీఆర్ఎస్ పార్టీ అద్దె కోసం అవసరమైన రూ. 8కోట్ల చెక్కును సజ్జనార్ కి అందజేశారు. ఈ మేరకు ఇవాళ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ను బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్రెడ్డి, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, తుంగబాలు, కురువ విజయ్ కుమార్ కలిసి శ్రీ విజ్ఞప్తి చేశారు. అ కోసం అవసరమైన రూ. 8 కోట్ల చెక్కును సజ్జనార్కు అందజేశారు. అయితే బీఆర్ఎస్ అధికారంలో ఉండగా తమ మీటింగ్ లకు ఆర్టీసీ బస్సులను తాము అద్దెకు కోరినా ఇవ్వలేదని.. గతంలో కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు. అయితే బీఆర్ఎస్ సభ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

### తెలంగాణ చౌరస్తాలో నిరసన ప్రదర్శన!




**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 08**

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో సయ్యద్ మస్తాబా అలీపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా న్యాయవాదులు విదులను బహిష్కరించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి నేతృత్వంలో విడుదల బహిష్కరణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు కోర్టు ప్రాంగణం నుండి ప్రాంగణం బయట వరకు ర్యాలీగా వెళుతూ నినాదాలు చేశారు. న్యాయవాదుల దాడులపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు కోర్టు బయట నుండి పెద్ద ఎత్తున నినాదాలతో తెలంగాణ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ నిరసన తెలియజేసి పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు ఈ సందర్భంగా సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ పాలు దఫాలుగా న్యాయవాదులపై దాడులు జరగడం అత్యంత బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం దాడికి నిరసనగా ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ వాదులపై దాడులు చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు ఉపాధ్యక్షుడు వెంకటయ్య కోశాధికారి వెంకట్రావు సంయుక్త కార్యదర్శి నాగోజి ఇతర కార్యవర్గ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్యాస్ ధరలు పెంపు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

సామాన్య ప్రజల జీవన వ్యయానికి మరో ఎదురు దెబ్బ తగిలింది. గృహావసరాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.50 మేర పెంచింది. ఈ పెరిగిన ధరలు మంగళవారం నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య వినియోగదారులపై , రాష్ట్ర ప్రభుత్వంపై కలిపి ప్రతినెలా భారీ ఆర్థిక భారాన్ని మోప నుంది,తెలంగాణ రాష్ట్రం లో గ్యాస్ వినియోగం గణ నీయంగా ఉంది. అంచనాల ప్రకారం.. రాష్ట్రంలోని వినియోగదారులు ప్రతి నెలా దాదాపు కోటి వరకు వంటగ్యాస్ సిలిండర్లను కొనుగోలు చేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల నేరుగా వారిపై నెలకు అదనంగా రూ.50 కోట్ల భారాన్ని మోపనుంది. ఇది ఇప్పటికే అధిక ధరలతో సతమత మవుతున్న సామాన్య ప్రజలకు మరింత భారంగా మారనుంది.మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ఈ ధరల పెరుగుదల కారణంగా అదనపు ఆర్థిక భారాన్ని ఎదుర్కోనుంది. ఈ పథకం కింద రాష్ట్రంలో దాదాపు 42.90 లక్షల మంది లబ్ధిదారులకు ప్రభుత్వం కేవలం రూ. 500కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తోంది. కేంద్రం ధరలు పెంచినప్పటికీ.. ఈ లబ్ధిదారులకు అదే ధరకు సిలిండర్‌ను సరఫరా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చింది. దీని ప్రకారం, పెరిగిన ఒక్కో సిలిండర్‌పై రూ.50 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం రాయితీ రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ చర్యతో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులపై ప్రస్తుత ధరల పెరుగుదల ప్రభావం ఉండదు. అయితే.. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా అదనంగా రూ. 21.45 కోట్లను భరించాల్సి ఉంటుంది. ఇతర వినియోగదారుల పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. మహాలక్ష్మి పథకం పరిధిలోకి రాని దాదాపు 99.82 లక్షల మంది విని యోగదారులు ఈ ధరల పెరుగుదల కారణంగా తీవ్రంగా నష్టపోనున్నారు. వీరికి ఎలాంటి రాయితీ లేనందున.. వారు కొను గోలు చేసే ప్రతి సిలిండర్‌పై అదనంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. ఇది వారి నెలవారీ ఖర్చులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.

## పదవ తరగతి స్పాట్ వాల్యువేషన్ కేంద్రంలో సమస్యలకు వినతి:టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్

**నివాస్ న్యూస్ ఖమ్మం**

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి స్పాట్ వాల్యువేషన్ కేంద్రంలో ప్రధాన కార్యదర్శి పాపాలాల్ ఆధ్వర్యంలో టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శర్మ కు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది.అనారోగ్య కారణంగా విధులు నిర్వహించలేని ఉపాధ్యాయులకు మరియు గర్భిణీ మహిళా ఉపాధ్యాయురాలకు స్పాట్ వాల్యువేషన్ విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని, కేంద్రంలో ఉపాధ్యాయులకు తగిన సౌకర్యాలు కల్పించాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి విధులు నిర్వహించాలని దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని వివరించగా డిఇఓ సానుకూలంగా





స్పందించి,అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ జూలూరుపాడు మండల ప్రధాన కార్యదర్శి హనుమా,సంఘ నాయకులు విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై ఉరి శిక్ష హర్షణీయం సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

దిల్‌సుక్‌నగర్ బాంబు దాడి కేసులో ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఉగ్రవాదులకు ఉరి శిక్ష విధించడం ద్వారా న్యాయబద్ధతకు న్యాయం జరిగినట్లు భావించవచ్చని సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ దారుణ ఘటనలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. 120 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనను గుర్తు చేసుకుంటూ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గత 12 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎటువంటి ప్రధాన ఉగ్రవాద దాడులు జరగకుండా కేంద్రం సమర్థమైన రక్షణ చర్యలు తీసుకుందని అన్నారు. "దావూద్ ఇబ్రహీం, మెమెన్ సోదరులాంటి ఉగ్రవాదులు దేశంలో బాంబు దాడులు చేసి వందలాది మంది ప్రాణాలు తీసారు. కానీ ఇప్పుడు దేశ భద్రత బలోపేతమై, భారత్ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. మోదీ నాయకత్వంలో కరోనా వ్యాక్సిన్‌లను ప్రపంచ దేశాలకు సరఫరా చేయడం ద్వారా దేశ ఖ్యాతి పెరిగింది" అని తెలిపారు. అయితే, ఉగ్రవాదులు సుప్రీంకోర్టులో అప్పీలు చేసి మరొకసారి విచారణ పేరుతో పది సంవత్సరాలు కాలయాపన చేయవచ్చని సూచిస్తూ, అరబ్ దేశాల మాదిరిగా శిక్షలను తక్షణమే అమలు చేయాలన్నది ప్రజల ఆకాంక్ష అని అభిప్రాయపడ్డారు. పరారీలో ఉన్న మిగిలిన ఉగ్రవాదిని పట్టుకుని



ప్రత్యేక విచారణ ద్వారా నెల రోజుల్లోనే తీర్పు చెప్పి ఉరి శిక్ష అమలు చేయాలని, అంతేకాకుండా దేశ భద్రతను మరింతగా బలోపేతం చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి కేంద్రాన్ని కోరారు.

## యువత ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ఏప్రిల్ 08**


అభిమానుల ప్రాణాలు తీస్తున్న స్టార్లు. విచ్చల విడిగా బెట్టింగ్ యాప్స ప్రమోషన్ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం మనుషుల ఉసురు తీసు కుంటుంది. ఈ సైతాన్‌ని అందంగా తయారు చేసి తమ అభిమాన తారలే వాళ్ల అభిమానుల ప్రాణాలపై ఉసిగొల్పుతున్నారు. ఒక మనిషికి ముఖ్యంగా తమను అభిమానించే వాళ్ల ప్రాణాలను తీసేంత రాక్షసత్వం ఎక్కడి నుంచి వస్తుంది? అంత రాక్షసత్వా నికి పాల్పడిన చాలా నార్మ ల్‌గా ఎందుకు నవ్వుతున్న మొహంతో కనిపిస్తున్నా రు? ఇన్ఫ్లుయెన్సర్ అంటే మరణాన్ని ఇన్ఫ్లుయెన్స్ చేయడమా ? నిజంగానే వాళ్లకు బెట్టింగ్ యాప్స్‌పై అవగాహనా లేకుండానే ఒప్పందాలు, ప్రమోషన్స్ చేశారా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఏవో గాని. చనిపోయిన ప్రాణాలకు సమాధానమైతే ఇన్ఫ్లు యెన్సర్లు, మేధావులు, మానసిక వైద్య నిపుణులు ఎవ్వరు ఇవ్వలేరు. బ్యాన్ చేసినా భయపడని భూతం! తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రభుత్వాలు చాలా కాలం క్రితమే బ్యాన్ చేశాయి. తెలుగు రాష్ట్రా ల్లోని ఐపీవో అడ్రెస్సుల్లో ఈ యాప్స్ యాక్సెస్ కాలేవు. కానీ ఏపీ, తెలంగాణాలో రోజు అనేక యాప్స్ ద్వారా కొన్ని లక్షల కోట్ల బెట్టింగ్ నడుస్తుంది. అయితే యాక్సెస్ కానివి కేవలం ప్రభుత్వ పర్మిషన్ ఉన్నా యాప్స్ మాత్రమే. వీటిలో లిమిటెడ్ గానే బెట్టింగ్ చేసే అవకాశ ముంటుంది. వీటికే ప్రముఖ క్రికెటర్లు బ్రాండ్ అంబాసి డర్లుగా కొనసాగుతున్నా రు. కానీ.. రాష్ట్రంలో




నడుస్తున్నాయన్ని ఇల్లీగల్ యాప్స్ మాత్రమే. ఇవి యాప్ రూపంలో ప్లే స్టోర్‌లో కనిపించిన వెబ్ సైట్‌కి రీ డైరెక్ట్ అవుతుంటాయి. బాధ్యత ఎవరిదో ఎవరికీ తెలుసు.. జియో మేనియా తర్వాత స్మార్ట్ ఫోన్ల వాడ కం మితి మీరిపోయింది, ప్రతి ఇంట్లో 3–5 స్మార్ట్ ఫోన్లు ఫుల్ నెట్ బ్యాలె న్స్‌తో పిల్లలకి ఇస్తున్నారు పేరెంట్స్‌దే నేరమని కొందరు విజ్ఞాన ప్రదర్శనలు చేస్తుంటారు. స్మార్ట్ ఫోన్లు, జియో మేనియా క్రియేట్ చేసింది పేరెంట్స్ కాదు వారికి మార్కెట్‌ని వ్యవస్థ పోకడలను రెస్ట్రిక్ చేసేంత కెపాసిటీ లేదు.

## మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద లారీ బీభత్సం

హైదరాబాద్ నివాన్ న్యూస్ ఏప్రిల్ 8 హైదరాబాద్మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో హొంగార్డ్ మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. కూకట్‌పల్లి నుంచి మియాపూర్ వైపు వేగంగా వస్తున్న లారీ అదుపు తప్పి.. యూటర్న్ సమీపంలో ట్రాఫిక్ అంబ్రెల్లాను ఢీకొంది. దీంతో అక్కడ ట్రాఫిక్ విధుల్లో ఉన్న రాజవర్ధన్, వికేందర్, సింహాచలం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందాడు.హొమరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.



ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సింగరేణి పారిశుధ్య కార్మికుల పని వేళల్లో మార్పు

రామవరం, ఏప్రిల్ 8 :**నివాస్ న్యూస్ ప్రతినిధి** రోజురోజుకి పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా పనివేళలు మార్చాలంటూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ పారిశుధ్య కార్మికులు కోరుతున్నారు. వీరు రోజూ ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు కాలనీల్లో విధులు నిర్వహిస్తూ ఉంటారు. కాగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎండలో పనిచేయడం కష్టంగా మారిందని, ప్రతి ఏడాది ఏప్రిల్ నెల నుంచి తమ పని వేళలు మార్చేవారని, ఈ సంవత్సరం ఏప్రిల్ దాటుతున్నప్పటికీ పనివేళలు మార్పు చేయలేదని తెలిపారు. వడదెబ్బ బారిన పడుతూ అనారోగ్యానికి గురైతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వీరి విజ్ఞప్తులపై జనరల్ మేనేజర్ సివిల్ టి.సూర్యానారాయణ సానుకూలంగా స్పందించారు. సింగరేణి వ్యాప్తంగా హౌస్ కీపింగ్, పారిశుధ్య కార్మికులు సుమారు 3 వేల మంది ఉంటారని, ఇప్పటికే మణుగూరు, కొత్తగూడెం కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా, ఇల్లందు ప్రాంతాల్లో పనిచేస్తున్న వారి నుండి వచ్చిన అభ్యర్థన మేరకు రేపటి (బుధవారం) నుండి ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకే విధుల నిర్వహణ ఉంటుందని తెలిపారు.

## వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై బాలింతలకు అవగాహన

**నివాస్ న్యూస్ ప్రతినిధి** కారేపల్లి, ఏప్రిల్ 08 : గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పాటు ప్రతీ నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ ఇవ్వొచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.మాలతి కుమారి అన్నారు. ఖమ్మం జిల్లా కామేపల్లి ప్రాజెక్ట్ కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ సెక్టార్ లోని లావుడియాతండా అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం పోషణ పక్షంలో భాగంగా వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 22వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మంగళవారం మొదటి రోజు గర్భిణీల బరువు, ఎత్తు చూసినట్లు చెప్పారు. వెయ్యి రోజులు అంటే ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఉన్న సమయాన్ని వెయ్యి రోజులు అంటారన్నారు. ఈ వెయ్యి రోజుల్లో గర్భిణీ సరైన పోషకాహారం తీసుకుని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టడం ఆరోగ్యకరమన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలను కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం మొదలుపెట్టాలన్నారు. వయసుకు తగ్గ ఆహారం పెడుతూ శిశువుకు రెండు సంవత్సరాలు



పూర్తయ్యేంత వరకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా తల్లులు చూసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ ఎల్. సుజాత, ఆశ గమ్మి, అంగన్‌వాడీ ఆయ లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# వేతన చెక్ జారీకి లంచం. పట్టుబడ్డ ఐకేపి సిసి




**కరీంనగర్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

ఏసిబి డీఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఐకేపిలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్(సిసి) సురేష్ పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు.. వివోఏగా విధులు నిర్వహిస్తున్న స్వప్న వద్ద నుండి ?20,000 డిమాండ్ చేయగా.. పదివేల రూపాయలు తీసుకుంటుండగా ప్రత్యక్షంగా పట్టుకున్న ఏసీబీకి అధికారులు తన వేతనానికి సంబంధించిన చెక్ జారీచేయాడానికి ఇప్పటికే ?5000 లంచం ముట్టచెప్పినట్లు వెల్లడించిన బాధితులు

# వన వాసం వీడి.. జన వాసంలోకి!



**హైదరాబాద్, నివాస్ న్యూస్ఏప్రిల్ 08**

ఆపరేషన్ కగార్' పేరిట మావోయిస్టులను అంతమొందించేందుకు కేంద్రం కంకణం కట్టుకుంది. వరుస ఎన్ కౌంటర్లతో అన్నలకు చమటలు పట్టిస్తోంది. ఈ నేపథ్యంలో వందల సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోతున్నారు. ఆయుధాలు వీడి జన జీవన స్రవంతిలో కలసిపోతున్నారు. గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు అమిత్ షా తెలిపారు.


# ఫిర్యాదు చేసిన వాళ్లనే చితకబాదిన పోలీసులు



**నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో పోలీసుల దాష్టికం ఇందల్వాయి మండల కేంద్రంలో తన పాన్ షాప్ ముందు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తాగుతున్నారని 100కు కాల్ చేసి ఫిర్యాదు చేసిన కుమ్మరి సాయిలు అనే వ్యక్తి ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని, ఫిర్యాదు ఎందుకు తీసుకోవట్లేదని అడిగినందుకు తనను పోలీసులు దారుణంగా కొట్టారని ఆరోపిస్తున్న కుమ్మరి సాయిలు కాపాడాల్సిన పోలీసులే క్రూరంగా ప్రవర్తిస్తే సామాన్య ప్రజలు ఎలా బ్రతకాలని, కారణం లేకుండా మమ్మల్ని కొట్టిన పోలీసులపై కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న బాధితులు

# బోల్తాపడ్డ ఆర్టీసీ బస్సు.



**హనుమకొండ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగురోడ్డు వద్ద బోల్తాపడ్డ ఆర్టీసీ బస్సు. ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలు. 108 సహాయంతో వరంగల్ ఎంజిఎంకు తరలింపు.. ఒంగోలు నుండి అదిలాబాద్ హన్మకొండ మీదుగా వెలుతుండగా ఈ రోజు తెల్లవారు జామున ఘటన...

# దిల్ సుఖ్ నగర్ బ్లాస్ట్ కేసు లో నిందితులకు చుక్కెదురు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

నిందితుల అప్పీల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు. ఎన్ఐఏకోర్టు ఇచ్చిన తీర్పు ను సమర్ధించిన హైకోర్టు.

# బీఆర్ఎస్ సభకు 3 వేల బస్సులు

**ఆర్టీసీకి బస్సుల కోసం రూ.8 కోట్లు చెల్లింపు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కేటీఆర్ భేటీ**

**నేడు గ్రేటర్ పరిధిలోని నేతలతో సమావేశం**

**త్వరలో నియోజకవర్గాలకు ప్రచార సామగ్రి**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరం హైదరాబాద్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలవారీగా పార్టీ కీలక నేతలతో వరుస భేటీలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా జన సమీకరణపై పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ ప్రయత్నాలు వేగవంతం చేశారు. గ్రామాలవారీగా లెక్కలు వేసుకుంటూ వాహనాలు సమకూర్చుకుంటున్నారు. సభకు తరలివచ్చే ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల కోసం 3 వేల బస్సులు సమకూర్చాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి దరఖాస్తు చేసింది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు సోమవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిశారు. బస్సులకు అద్దె కోసం రూ.8 కోట్ల చెక్కును సజ్జనార్‌కు అందజేశారు.

ఉమ్మడి వరంగల్ నేతలతో కేటీఆర్ భేటీ

ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సోమవారం నందినగర్ నివాసంలో భేటీ అయ్యారు. జన సమీకరణపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కనీసం రెండున్నర లక్షల మందిని సభకు తరలించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలను ఈ నెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పార్టీ ఇచ్చే ప్రచార సామగ్రిని క్షేత్ర స్థాయికి చేరవేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. పార్టీ కండువాలు, జెండాలు, వాల్ పోస్టర్లు తదితర ప్రచార సామగ్రి పంపిణీ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. 'స్వరాష్ట్రాన్ని సాధించాం.. సగర్వంగా నిలబెట్టాం'నినాదంతో 'ఛలో వరంగల్'పేరిట రూపొందించిన రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను ఒకటిరెండు రోజుల్లో కేటీఆర్ ఆవిష్కరించనున్నారు.

నేడు 'గ్రేటర్'నేతలతో సమావేశం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం ఉదయం 10.30కు తెలంగాణ భవన్‌లో జరగనుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ భేటీని సమన్వయం చేస్తారు. సభకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి జన సమీకరణపై ఈ సమావేశంలో చర్చిస్తారు. గ్రేటర్ పరిధిలోనే బీఆర్ఎస్‌కు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉండటంతో జన సమీకరణను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.

# ఈదురు గాలులకు విద్యుత్ లైన్ లు ధ్వంసం





**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : సోమవారం సంబంధించిన ఈదురు గాలులు,అకాల వర్షానికి ఎన్పీడీసీఎల్ అశ్వారావుపేట సబ్ డివిజన్ పరిధిలో ని దమ్మపేట,అశ్వారావుపేట మండలాల్లో విద్యుత్ స్థంబాలు,లైన్ ధ్వంసం సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లినట్లు ఏడీఈ బి.వెంకటరత్నం మంగళవారం తెలిపారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణముగా చెట్లు కొమ్మలు విరిగి కరెంటు లైన్స్ మీద పడటం తో దమ్మపేట మండలంలో 45 స్థంబాలు,2 ట్రాన్స్ఫార్మర్స్,అశ్వారావుపేట మండలంలో 15 స్థంబాలు ధ్వంసం అయ్యాయని వివరించారు.విద్యుత్ వినియోగదారులకు స్వల్ప అంతరాయం కలగడంతో నాతో పాటు,సబ్ డివిజన్ పరిధిలో గల ఏ ఈ లు, సబ్ ఇంజనీర్లు,ఓ అండ్ ఎం,ఇతర విద్యుత్ సిబ్బంది హుటాహుటిన స్పందించి రాత్రికి రాత్రే శ్రమించి అన్ని లైన్స్ మరమ్మతులు చేసి దమ్మపేట మరియు అశ్వారావుపేట మండలాల పరిధి లోగల అన్ని గ్రామాల వినియోగదారులకు రాత్రి 2:00 గంటల లోపు విద్యుత్ పునరుద్ధరించామని అన్నారు. విరిగిన స్థంబాలు చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ ల విలువ 4 నుంచి 5 లక్షలు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశాం అని అన్నారు. అలాగే గాలీ దుమ్ము లు, వర్షాల సమయాలలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా వైర్ లు తెగిపడిన, స్థంబాలు విరిగి పడినా వాటికీ దూరంగా ఉండి వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలిపి ప్రమాదాలు జరగకుండా ఉండేలా విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏడీఈ తెలిపారు.

# రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

**రేపటినుండి మూడు రోజుల పాటు రెవిన్యూ, అగ్రికల్చర్ అధికారులతో నుండి స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి నష్టం వాటిల్లిన పంట ను పరిశీలన చేసి నివేదిక ఏర్పాటు చేస్తాం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్**



**మంగపేట మండలం నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**

మంగళవారంరోజు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలం నరసింహసాగర్,మోట్ల గూడెం,మల్లూరు, గ్రామాలలో నిన్న కురిసిన భీకర వర్షం వల్ల నేలపాలు అయినా వరి పంట కొన్ని పదుల సంఖ్యల ఎకరాల్లాలో 80% ధాన్యం నీలాపాలు అవ్వడం వల్ల నోటిదాకా వచ్చిన పంట వరితో పాటు అన్ని పంటల నష్టాన్ని, పరిశీలించిన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి వారితో పాటు తాసిల్దార్ , ఎంపీడీవో భద్ర నాయక్,ఎఓ చేరాలు, ఎంపీ ఓ మమతా తో కలిసి , పంట నష్టాన్ని పరిశీలన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అదేవిధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ద్రుష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చొరవ చూపుతామని రైతన్నలకు హామీ ఇస్తూ రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం రైతంగానికి పంట నష్ట పరిహారం తప్పకుండ అందిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు హాజరయ్యారు.

# ట్రంప్ దెబ్బకు విమానాల నిండా ఐఫోన్లను ఇండియా, చైనాల నుండి అమెరికాకు పంపిన యాపిల్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8**



ట్రంప్ టారిఫ్ ల భయంతో ఇండియా, చైనాల నుంచి 5విమానాల్లో తరలింపు మార్చి నెలాఖరులో కేవలం మూడు రోజుల్లోనే ఎగుమతి ఇప్పటికిప్పుడు ధరలు పెంచబోమని స్పష్టం చేసిన యాపిల్ ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్ ల నుంచి తప్పించుకునేందుకు యాపిల్ కంపెనీ వేగంగా స్పందించింది. భారత్, చైనాలలో తయారైన ఐఫోన్లను విమానాల్లో అమెరికాకు చేరవేసింది. కేవలం మూడు రోజుల వ్యవధిలో 5 విమానాలలో ఐఫోన్లను ఎగుమతి చేసినట్లు విమానాశ్రయం అధికారులు తెలిపారు. భారత్ నుంచి మూడు విమానాలు, చైనా నుంచి రెండు విమానాలు నిండా ఐఫోన్లతో అమెరికా చేరుకున్నాయని వివరించారు. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలులోకి వస్తాయన్న ప్రకటన నేపథ్యంలో మార్చి నెలాఖరులో యాపిల్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది పన్ను పోటును తగ్గించుకోవడానికి భారత్, చైనాలలోని తమ ఫ్యాక్టరీలలో తయారైన ఐఫోన్లు అన్నింటినీ వెంటనే అమెరికాకు చేరవేసింది. దీనివల్ల ఐఫోన్ల ధరలను మరికొంతకాలం స్థిరంగా ఉంచేందుకు యాపిల్ కంపెనీకి అవకాశం లభించిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇందుకు తగ్గట్లుగానే ట్రంప్ టారిఫ్ లు అమలులోకి వచ్చినప్పటికీ ఇప్పటికిప్పుడు ఐఫోన్ల ధరలు పెంచే ఆలోచన ఏమీ లేదని యాపిల్ కంపెనీ ఓ ప్రకటన విడుదల చేసింది.

# వచ్చే నెలలో ఆర్టీసీ కార్మికుల సమ్మె?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 08**




తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె మేఘాలు కమ్ముకుంటున్నాయి. కార్మికులు, ఉద్యోగులు గత కొంతకాలంగా తమ డిమాం డ్ల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ, అధి కార యాజమాన్యం నిర్ల క్ష్యంగా వ్యవహరి స్తోందని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఇప్పటికే మూడు సార్లు సమ్మె నోటీసులు ఇచ్చిన రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి సమ్మె మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధమ వుతోంది.ఆర్టీసీ యాజ మాన్యం తమ సమస్యలపై చర్చలు జరిపేందుకు ముం దుకు రావాలని ఉద్యోగులు కోరుతున్నప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. లేబర్ కమిషనర్‌తో చర్చలు జరిపే అవకాశం కల్పించి నా, ఆర్టీసీ యాజమాన్యం అందులో పాల్గొనకపోవ డంతో చర్చలు జరగకుం డానే ఆర్ టి సి. జె ఏ సినేతలు వెనుదిరిగారు. ఇది ఉద్యో గులలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపుతూ, తమ వాదనలకు మద్దతు గా చర్యలు తీసుకోకపోవ డం పట్ల ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఇప్పుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను కారణంగా చూపు తున్న యాజమాన్యం, కీలక విషయాల్లో నిర్ణయాలు తీసుకోవడం నుండి తప్పించుకుంటోందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా, ఆర్టీసీ ఉద్యోగు లకు ఇచ్చిన హామీల అమలులో పురోగతిలేదు. ఇంకా చాలా మంది ఉద్యోగులకు పూర్తిగా జీతాలు కూడా పడని పరిస్థితి నెలకొంది. విలీన ప్రక్రియ గురించి ఎటువంటి ప్రకటన లేకుండా, ప్రభు త్వం చురుగ్గా వ్యవహరిం చకపోవడం పట్ల తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైగా పెండింగ్ బిల్లుల గురిం చి కూడా ఎవరూ స్పందించ కపోవడంతో సమస్యలు మరింత పెరిగినట్లయ్యిం ది.ఈ పరిస్థితుల్లో ఉద్యోగ భద్రత కల్పించాలన్న డిమాండ్‌తో పాటు, ఆర్టీసీ బస్సులను రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేయాలని, ఉద్యోగులకు పూర్తి స్థాయిలో జీతాలు చెల్లించాలని, విలీన ప్రక్రియను పూర్తిచేయాలని ఆర్ టి సి జేఏ సి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇవేవీ పరిష్కారం కాదనే అభిప్రాయంతో, వచ్చే నెల 7వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాట పట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వం వెంటనే చర్చలకు రావలసిన అవసరం ఉందని, లేదంటే ఆర్టీసీ సేవలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని కార్మి కులు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన హైదరాబాద్ లో ఈదురు గాలుల బీభత్సం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 8 తెలంగాణలో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలియజేసింది. అంతేకాదు తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. భద్రాది కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఇక హైదరాబాద్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది ఐఎండీ. దీంతో వేడితో అల్లాడుతున్న ప్రజలు కాస్తంత సేద తీరే అవకాశం ఉంది. మరోవైపు హైదరాబాద్లో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఎమర్జెన్సీ అయితే తప్ప పొరపాటున కూడా ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు పెద్ద ఎత్తున వీచాయి. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలులకు చెట్లు కూలడంతో పలు చోట్ల ట్రాఫిక్ జాం ఏర్పడింది. పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి. నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, ఖమ్మం మినహా.. మిగతా అన్ని జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి.

# ఏపీలో అండర్ గ్రౌండ్ న్యూక్లియర్ సబ్ మెరైన్ బేస్ - డ్రాగన్ వస్తే దంచుడే!

**తూర్పు తీరంలో నూతన నౌకా స్థావరం**
**రాంబిల్లిలో అర్ధమాన్ రెడీ**
**యుద్ధ నౌకల మకాం కూడా ఇక్కడే**
**వచ్చే ఏడాది జల ప్రవేశానికి సన్నాహాలు**
**ఆంధ్రా కిరీటంలో మరో కలికితురాయి**
**670 హెక్టార్లలో ఐఎన్ఎస్ వర్ష అంకురార్పణ**
**అణు జలాంతర్గాములు, యుద్ధనౌకలకు ఆశ్రయం**
**ఇక్కడ 12 సబ్‌మెరైన్ల విడిదికి అవకాశాలు**
**టన్నెల్స్, బంకర్లు.. ఈ హార్బర్ స్పెషల్**



డెస్క్ ఇంచార్జ్, నివాస్ న్యూస్ ప్రతినిధి బంగ్లాదేశ్ చికెన్ నెక్ సమీపంలో వైమానిక స్థావరాన్ని ఏర్పాటుచేసుకుని నకరాలు పోతున్న డ్రాగన్‌ను చిత్తు చేసేందుకు భారత్ సర్వ సన్నద్ధమవుతోంది. భారతదేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ అణు జలాంతర్గామి కోటను నిర్మించనుంది. తూర్పు నౌకాదళ కేంద్రం విశాఖపట్టణానికి దక్షిణంగా సుమారు 50 కిలోమీటర్ల దూరంలోని రాంబిల్లి గ్రామం అంతర్జాతీయ యుద్ధ నౌకస్థావరంగా అవతరిస్తోంది. ఇక్కడ భారత అణు జలాంతర్గాములు, యుద్దనౌకలకు ఓ స్థావరాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇక పశ్చిమ తీరంలో కర్నాటకలోని కార్వార్ నౌకా స్థావరం విస్తరణ పనులు కూడా స్పీడందుకున్నాయి. సముద్ర రక్షణ వలయ సామర్థ్యాన్ని పెంచే దిశలో మరో అడుగు ఊపందుకుంది. తూర్పు తీరంలో రక్షణ అవసరాల కోసం నిర్మిస్తున్న నేవీ ప్రత్యామ్నాయ స్థావరం ఐఎన్ఎస్ వర్షను 2026లో ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇది పూర్తిగా వ్యూహాత్మక స్థావరం.

ప్రత్యామ్నాయ నేవీ స్తావరం..

అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి సముద్ర తీరాన్ని ఆనుకొని నేవీ ప్రత్యామ్నాయ స్థావరం నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం 670 హెక్టార్ల అటవీ భూమిని కేటాయించింది. ఇక.. ఏపీ ప్రభుత్వం కూడా భూసేకరణలో సహరించింది. ఈప్రాజెక్టు తొలి దశ 2022 నాటికి, మలి దశ నిర్మాణం 2025 నాటికి పూర్తి కావాల్సి ఉంది. అయితే.. కొవిడ్ కారణంగా ఆలస్యమైంది. ప్రస్తుతం తొలి దశ నిర్మాణం పూర్తి కావొచ్చింది. అచ్యుతాపురంలో బాబా అటమిక్ రిసెర్చ్ సెంటర్ (బార్క్) నుంచి ఐఎన్ఎస్ వర్షకు సంపూర్ణ సహకారం అందుతోంది. అచ్యుతాపురంలో ఈ అటామిక్ రిసెర్చ్ సెంటర్‌కు 2,200 ఎకరాలు కేటాయించారు.

రిపేర్లు, నిర్వహణ అంతా ఇక్కడే..

రాంబిల్లి స్థావరంలో అణు జలాంతర్గాముల నిర్మాణమే కాకుండా.. మరమ్మతులు, నిర్వహణ వంటి అన్ని ఏర్పాట్లు ఉన్నాయి. ఈ కేంద్రంలో బంకర్లు, సొరంగ వ్యవస్థలు, ఇన్నర్, ఔటర్ హార్బర్ వంటి సౌకర్యాలున్నాయి. హైసెక్యూరిటీతో ఏర్పాటు చేస్తున్న ఈ వ్యూహాత్మక స్థావరం బంగాళాఖాతం, హిందూమహాసముద్ర ప్రాంతంలోని జలాల్లో నిఘాను పెంచనుంది. ముఖ్యంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా చర్యలను పసిగట్టేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

సబ్ మెరైన్ హబ్‌గా రాంబిల్లి..

శత్రువుల కంట పడని రీతిలో యుద్ధనౌక స్థావరాలను ఇప్పటి వరకూ రష్యా, చైనా మాత్రమే నిర్మించుకున్నాయి. ఆ కోవలోనే భారత్ కూడా రాంబిల్లి (ఐఎన్ఎస్ వర్ష)ను వ్యూహాత్మక స్థావరంగా ఎంచుకుంది. చైనాకు దీటైన సమాధానం చెప్పడమే దీని ప్రధాన ఉద్దేశం. ఇది భారత నౌకాదళానికి సబ్‌మెరైన్ల హబ్‌గా ఉంటుంది. ఇక్కడ 12 సబ్‌మెరైన్లను లంగరు వేసుకోవచ్చు. అందులో అణు జలాంతర్గాములకే అధిక ప్రాధాన్యం. హైనాన్ ద్వీపంలో చైనా అణు జలాంతర్గామి స్థావరం తరహాలోనే.. రాంబిల్లిలో సముద్రం నీటి లోతు ఎక్కువగా ఉంటుంది. దీంతో జలాంతర్గాములు ఉపగ్రహాల కంటపడే అవకాశాలు ఉండవు. సునాయశంగా నీటిలోకి చేరుకుంటాయి. బయటకు వెళ్లగలవు. వీటిని ఉపగ్రహాలు గానీ, నిఘా విమానాలు గానీ కనిపెట్టే చాన్స్ ఉండదు. సముద్రంలో టన్నెళ్ల గుండా సబ్‌మెరైన్లు హబ్‌కు చేరుకునేలా ఈ నిర్మాణం చేశారు. దీనికి పదేళ్లకుపైగా పట్టింది. 2014 ఆగస్టులో ఇక్కడ స్థావరాన్ని నిర్మిస్తున్నట్టు వార్తలు వెలువడ్డాయి.

అరిహంత్.. అరిఘాత్ దూకుడు..

విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో 2004 నుంచి న్యూక్లియర్ సబ్‌మెరైన్ల నిర్మాణం జరుగుతోంది. స్ట్రాటజిక్ స్ట్రయిక్ న్యూక్లియర్ సబ్‌మెరైన్స్ (ఎస్ఎసబీఎన్) పేరుతో నాలుగు న్యూక్లియర్ సబ్‌మెరైన్ల నిర్మాణానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్ (ఏటీవీ) ప్రాజెక్టును 2004లో ప్రారంభించారు. ఇందులో మొదటిది అరిహంత్ . దీని నిర్మాణానికి రష్యా సహకారం తీసుకున్నారు. 2009లో జల ప్రవేశం చేశారు. అనేక ట్రయల్స్ అనంతరం 2016 ఆగస్టులో నేవీకి అప్పగించారు. ఇక రెండోది ఐఎన్ఎస్ అరిఘాత్. 2017లో ట్రయల్స్ వేశారు. 2024 ఆగస్టు 29న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేతుల మీదుగా జాతికి అంకితం చేశారు. వీటిని అరిహంత్ క్లాస్ అణు జలాంతర్గాములుగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో మిగిలిన రెండు సబ్‌మెరైన్ల నిర్మాణానికి ?40 వేల కోట్లు ఇవ్వనున్నట్టు ఆరు నెలల కిందట కేంద్ర హోం శాఖ ప్రకటించింది.

అదే బాటలో అర్ధమాన్ ..

సబ్ మెరైన్ ప్రాజెక్టులో నిర్మిస్తున్న మూడో న్యూక్లియర్ సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అర్ధమాన్. ఇది గతేడాది (2024) అక్టోబరులోనే సీ ట్రయల్స్‌కు వెళ్లింది. దీన్ని త్వరలో కమిషనింగ్ చేసి నేవీకి అప్పగించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్ కంటే అర్ధమాన్ పెద్దది. 7వేల టన్నుల సామర్థ్యం కలిగిన ఈ సబ్‌మెరైన్.. 3,500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. మరిన్ని కే -4 క్షిపణులను మోసుకెళ్తుంది. దీని తర్వాత నిర్మిస్తున్న న్యూక్లియర్ సబ్‌మెరైన్‌ను ప్రాజెక్ట్ ఎస్ -4 గా వ్యవహరిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఇది కూడా నిర్మాణం పూర్తి చేసుకొని సీ ట్రయల్స్‌లో ఉంది.

పశ్చిమలో కార్వార్.. తూర్పులో వర్ష

ప్రాజెక్ట్ సీబర్డ్‌లో భాగంగా కర్నాటకలోని కార్వార్ స్థావరం పశ్చిమ తీరాన్ని కాపాడుతోంది. ఇదే తరహాలో రాంబిల్లిలో ప్రాజెక్ట్ వర్ష తూర్పు తీరానికి రక్షణగా పహారా కాస్తుంది. కార్వార్ నౌకాదళ స్థావరంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల పలు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను ప్రారంభించారు. తాజా పరిణామాలతో ఈ స్థావరంలో 32 నౌకలు, సబ్‌మెరైన్‌లతోపాటు మరికొన్ని నౌకలు అందుబాటులోకి రానున్నాయి. హైనన్ దీవిలో చైనా అణు జలాంతర్గాముల స్థావరం మాదిరిగా రాంబిల్లి నౌకా స్థావరం కూడా ఉపగ్రహాలకు దొరకదు. లోతైన జలాల్లో సబ్ మెరైన్ల రాకపోకలకు ఇది అనువైన ప్రాంతం. గుట్టుగా ఖండాంతర క్షిపణులను మోసుకెళ్లడానికి న్యూక్లియర్ సబ్మెరైన్లకు ఇది తప్పనిసరి. ఇప్పటికే ఇన్నర్ హార్బర్ సిద్ధమైంది. ఔటర్ హార్బర్ పనులు శరవేగంగా సాగుతున్నట్టు సమాచారం. ఏడు వేల టన్నుల అరిహంత్ క్లాస్ అణు జలాంతర్గామి (ఎస్ఎస్బీఎన్- షిప్, సబ్ మెర్సిబుల్, బాలిస్టిక్, న్యూక్లియర్) ఐఎన్ఎస్ అర్ధమాన్ ఈ ఏడాది జలప్రవేశం చేయనుంది.

# ఏపీలో ఇంటింటికీ 'మనమిత్ర' - వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన

అమరావతి,నివాస్ న్యూస్ ప్రతినిధి దేశంలో తొలిసారిగా మనమిత్ర పేరుతో ఏపీ సర్కార్ వాట్సప్ గవర్నెన్స్ను ప్రారంభించిన విషయం తెలిసిందే. వివిధ రకాల పౌరసేవల్ని ప్రజలకు సులభతరంగా అందించేందుకు దీనిని ప్రవేశపెట్టింది. దీంతో ధ్రువపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకింది. దీనికోసం అధికారిక వాట్సప్ నంబర్ 95523 00009ను కేటాయించింది. ఆ అకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది.

ఈ క్రమంలోనే మనమిత్ర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇంటింటికీ మనమిత్ర కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు వాట్సప్ గవర్నెన్స్‌పై సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రతి పౌరుడి ఫోన్లో 9552300009 నంబర్ మనమిత్ర పేరిట సచివాలయ సిబ్బంది సేవ్ చేయనున్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు సర్కార్





అప్పగించింది.

మరోవైపు ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన పెంచేలా ప్రత్యేక కరపత్రం, వీడియో సందేశంను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రతి ఒక్కరూ వాట్సప్ గవర్నెన్స్ ఉపయోగించుకునేలా ఈ కార్యక్రమ రూపకల్పన చేసింది. ఇందుకోసం ఐటీ, రియల్టైమ్ గవర్నెన్స్ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 250కి రాష్ట్ర ప్రభుత్వం పైగా సేవలందిస్తోంది. జూన్ నెలకు 500కు పైగా సేవలందించాలనే దిశగా చర్యలు చేపట్టింది. తదుపరి దశలో 1000కిపైగా సర్వీసులు కల్పించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యంగా పెట్టుకుంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా వాట్సప్ గవర్నెన్స్‌ను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అందుబాటులోకి తెచ్చారు. మనమిత్ర ఇప్పటికే ప్రజాభిమానం చూరగొంటుందని అధికారులు తెలిపారు. చదువు రాని వారు కూడా కేవలం తమ వాయిస్ మెసెజ్ ద్వారా కూడా పని చేసేలా ఏఐ ఆధారిత చాట్‌బాట్ కూడా ఉందని పేర్కొన్నారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట 9552300009 నంబర్ను సేవ్ చేసుకోవాలని ప్రభుత్వం ప్రజలను కోరుతుంది.

# కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: పవన్

అల్లూరి జిల్లా, నివాస్ న్యూస్ ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండోరోజు పర్యటించారు. ఈ సందర్భంగా దుంబ్రిగుడ మండలంలోని కురిడి గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులతో కలసి పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు పవన్కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత గిరిజనుల కోరిక మేరకు కురిడి గ్రామాన్ని పవన్ కల్యాణ్ సందర్శించారు. అక్కడ నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని



పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా కురిడి గ్రామాభివృద్ధికి ఆయన తన సొంత నిధుల నుంచి రూ. 5లక్షలు ప్రకటించారు. ఈ గ్రామాన్ని తాను దత్తత గ్రామంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సుంకర మెట్ట వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో కాఫీ తోటల్లో నిర్మించిన చెక్క వంతెనను పవన్ ప్రారంభించారు. పర్యటన ముగిసిన అనంతరం పవన్ రోడ్డు మార్గంలో విశాఖ ఎయిర్పోర్టు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయల్దేరారు. అటునుంచి సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆయన చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. ప్రస్తుతం మార్క్ శంకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# పవన్ కు మోడీ ఫోన్ : సింగపూర్ కు జనసేనాని

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పవన్ కు ఫోన్ చేసి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ప్రధాని.. సింగపూర్ అవసరమైన సాయం చేయాలని ఇప్పటికే అక్కడి విదేశాంగ శాఖ అధికారులను అదేశించినట్లు పవన్ కు తెలిపారు.. ఈ సమయంలో అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

సింగపూర్ బయలుదేరిన పవన్, చిరంజీవి కుటుంబం

మరోవైపు, విశాఖ పర్యటన ముగించుకున్న పవన్ కల్యాణ్ ప్రత్యేక విమానంలో సింగపూర్ బయల్దేరి వెళ్లారు. అలాగే చిరంజీవి దంపతులు సైతం సింగపూర్ బయల్దేరారు..

ప్రమాదం ఎలా జరిగింది..

కాగా, పవన్ కల్యాణ్ భార్య అన్నా లెజినోవా ప్రస్తుతం సింగపూర్లో పిల్లలతో కలిసి ఉంటున్నారు.. ముఖ్యంగా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఆమె ఇండియాకి వస్తూ తన భర్తను కలుస్తూ ఉంటారు. అయితే ఎప్పటిలాగే మార్క్ శంకర్ రివర్ వ్యాలీ లో ఉన్న రోడ్ నెంబర్ 278 లో స్కూల్ కి నేడు చేరుకున్నారు. అయితే ఉదయం 9:45 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వెంటనే అక్కడి యాజమాన్యం సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ కి సమాచారం అందించారు.

కుకింగ్ స్కూల్లో మంటలు

ఇకపోతే ఇది టొమాటో కుకింగ్ స్కూల్.. ఇది వంట పాఠశాలను నిర్వహిస్తోంది. న్యూటన్ షో బ్యానర్ కింద విద్యా శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తూ వుంటుంది. ఇక ఇక్కడే మార్క్ శంకర్ విద్యను అభ్యసిస్తూ ఉండగా.. అది కుకింగ్ పాఠశాల కాబట్టి ఏదైనా తప్పిదం వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చు అనే అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి. ముందుగా మూడంతస్తుల భవనంలోని 2,3వ అంతస్తులలో మంటలు చెలరేగాయి. ఇక వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని.. పెద్దపెద్ద నిచ్చెనలు, కంబైన్డ్ ప్లాట్ఫామ్ నిచ్చెనలను వేసి మరి 15 మంది పిల్లలతో పాటు నలుగురు పెద్దలను రక్షించారు. ఇకపోతే పెద్ద ఎత్తున పొగ వెలువడడంతో పిల్లల ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్ళిందని ,దీంతో పిల్లలను హుటాహుటిన హాస్పిటల్ కి కూడా చేర్చినట్లు సమాచారం. అంతేకాదు ఇక్కడ సమీప ప్రాంతంలో ఉన్న దాదాపు 80 మందిని పోలీసులు అలాగే ఎస్సిడిఎఫ్ సిబ్బంది కాళీ చేయించారు. మొత్తం 19 మందిని హాస్పిటల్ కు తరలించినట్లు ఎస్సిడిఎఫ్ స్పష్టం చేసింది. గాయపడిన వారిలో ఒక విద్యార్థి చికిత్స పొందుతూ మరణించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు.. మార్క్ శంకర్ తో పాటు మిగిలిన 18 మంది క్షేమంగా ఉన్నారని తెలిపారు.. అందరికీ చికిత్స చేస్తున్నామని, ఏ ఒక్కరికి ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు.

# అకాల వర్షాలతో తీవ్ర నష్టం - ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు


అమరావతి,నివాస్ న్యూస్ ప్రతినిధి అకాల వర్షాలతో రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మైలవరం నియోజకవర్గంలో జి. కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాలలో అధికంగా రైతులు నష్టపోయారు. మామిడి, ధాన్యం, మొక్కజొన్న, కాకర వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని, లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది. అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలు: గాలి వాన బీభత్సం వల్ల మామిడి పండ్లు నేలరాలి పోయాయని రైతులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం కనుమూరులో ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. ఎ. కొండూరు మండలం రామచంద్రపురంలో బొప్పాయి నేల వాలింది. అనుముల్లంకలో సైతం నేలవాలిన మొక్కజొన్నను స్థానిక తెలుగుదేశం నేతలు పరిశీలించారు. అనంతలో నేలకొరిగిన మామిడి పంట: అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో భారీ ఈదురు గాలులకు రైతు గొర్తి ఆదినారాయణ అనే రైతుకు చెందిన మామిడి పంట నేలరాలింది. దాదాపు



ఐదెకరాల్లో భూమిలో అతడు మామిడి సాగు చేయగా ప్రస్తుతం పంట చేతికొచ్చింది. మరో నాలుగైదు రోజుల్లో కోయాల్సి ఉండగా ఇంతలోనే ఈదురు గాలులకు కాయలన్నీ రాలిపోవడం దురదృష్టకరం. సుమారు రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు గొర్తి ఆదినారాయణ వెల్లడించారు. ప్రభుత్వం తమను అదుకోవాలని ఆయన కోరుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో తీవ్ర పంట నష్టం: సోమవారం సాయంత్రం అకాల వర్షం, ఈదురు గాలులతో ఎన్టీఆర్ జిల్లాలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. విజయవాడ శివారు నున్న, కొత్తూరు తాడేపల్లి, రెడ్డిగూడెం, మైలవరం, ఎ.కొండూరు, తిరువూరు ప్రాంతాల్లో ఈదురు గాలులలకు మామిడి పంట దెబ్బతింది. ఎక్కువ స్థాయిలో చెట్టు నుంచి కాయలు రాలి కిందపడ్డాయి. రేపో, మాపో పంటను కోసి మార్కెట్కు తీసుకువెళ్దామని రైతులు భావించేలోపే అకాల వర్షం వారి ఆశలను నేలకూల్చింది. అసలే ఈ ఏడాది అంతంతమాత్రంగా మామిడి దిగుబడులు రాగా, ఉన్న పంట కాస్తా వర్షార్పణమైంది. లక్షల రూపాయలు వెచ్చించి మరీ కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న మామిడి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. భారీ వర్షాలతో దెబ్బతిన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులకు రైతులు మొర పెట్టుకుంటున్నారు.

# అమరావతిలో సీఎం చంద్రబాబు సొంత ఇల్లు - నేడు శంకుస్థాపన

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజారాజధాని అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సీఎం చంద్రబాబు రేపు (ఏప్రిల్ 9) శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8:51 గంటలకు సీఎం కుటుంబసభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. వెలగపూడిలోని సచివాలయం వెనక 9 రహదారి పక్కనే సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణం జరుగనుంది. సీఎం చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. రాజధానిలో సొంతింటి నిర్మాణం కోసం చంద్రబాబు కుటుంబం రైతుల నుంచి 5 ఎకరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో శంకుస్థాపన కార్యక్రమానికి ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. దాదీ రతన్ మోహినీ జీ మృతిపై దిగ్భ్రాంతి: బ్రహ్మ కుమారీస్ గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్‌గా సేవలందించిన రాజయోగిని దాదీ రతన్ మోహినీ జీ మృతి విచారకరమని సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 140కి పైగా దేశాల్లో భారతీయ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటి సమాజానికి శాంతి, మానవతా విలువల సందేశాన్ని మోహిని



జీ అందించారని కొనియడారు. ఆమె మరణం భారతీయ ఆధ్యాత్మిక ప్రపంచానికి తీరని లోటని వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా కూడా తనకు ఇది ఎంతో బాధాకరమని అన్నారు. దాదీ రతన్ మోహినీ జీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# గవర్నర్ల చర్యపై సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించిన పినరయి విజయన్

న్యూఢిల్లీ : తమిళనాడు గవర్నర్ చర్యని ఎండగడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని కేరళ సిఎం పినరయి విజయన్ స్వాగతించారు. తమిళనాడు గవర్నర్ బిల్లుల నిరవధిక నిలిపివేత అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాఖ్య వ్యవస్థను, అసెంబ్లీ ప్రజాస్వామ్య హక్కులను సమర్థించిందని మంగళవారం ఉద్ఘాటించారు. మంత్రిమండలి సూచనల ప్రకారం గవర్నర్ వ్యవహరించాలని అత్యున్నత న్యాయస్థానం ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేసిందని, నేటి తీర్పు బిల్లులను ఆమోదించడానికి నిర్దిష్ట కాలపరిమితిని కూడా నిర్దేశించిందని అన్నారు. అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఈ తీర్పు హెచ్చరికవంటిదని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి



దక్కిన విజయమని పునరుద్ఘాటించారు. కేబినెట్ బిల్లులను ఆమోదించినప్పటికీ గవర్నర్ నిలిపివేయడంతో తమ రాష్ట్రంలో 23 నెలలుగా అనిశ్చిత పరిస్థితి నెలకొందని అన్నారు.

# వాలంటీర్లపై పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవహారం రాజకీయాల్లో ఎప్పటికప్పుడు చర్చకు రాబోతుంది. తాజాగా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై మరొకసారి కీలక వ్యాఖ్యలు చేసిన తీరు సామాన్య జనాన్ని, రాజకీయ రంగాన్ని ఆందోళనలో ముంచింది. వాలంటీర్లకు హామీ ఇచ్చినట్లుగా ఎన్నికల్లో పెంచిన వేతనాలను తొలి క్యాబినెట్ సమావేశంలో చర్చించినట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. పవన్ కళ్యాణ్, కేవలం రాజకీయ ప్రస్థానమే కాకుండా, వాలంటీర్లకు సంబంధించిన పలు అంశాలను వివరిస్తూ, గత ప్రభుత్వం చేసిన తప్పులను వివరణగా తెలియజేశారు. ప్రధానంగా, గత వైసీపీ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇచ్చే అవకాశం లేకుండా, కేవలం గౌరవ వేతనాలతో వాలంటీర్లను నియమించిందని పేర్కొన్నారు. వారి ఉద్యోగం పై తప్పుడు అవగాహన కలిగి, వారు ఆర్థికంగా అందుకునే జీతాలను ఎక్కడ నుంచి పొందుతున్నారో సరైన నివేదికలు లేకుండా కార్యకలాపాలు సాగించారని పవన్ పేర్కొన్నారు.



వాలంటీర్ల ఉద్యోగాలపై తప్పులు

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేసే పద్ధతిలో, గత వైసీపీ ప్రభుత్వంపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. వాలంటీర్ ఉద్యోగాల పేరిట యువతను మోసం చేశారని, వారికి ఇచ్చిన జీతాలు పూర్తిగా అసంగతంగా ఉంటాయని ఆరోపించారు. గౌరవ వేతనాలు అనుకుంటే, అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు లేకుండా వాలంటీర్లను నియమించటం ఎంత వరకు సరైన చర్య అన్నదానిపై ఆయన అంగీకరించారు. వాలంటీర్ అనే పదం స్వచ్ఛంద సేవలకు సంబంధించినది, కానీ వైసీపీ ప్రభుత్వం దానిని పొరబాటుగా ప్రభుత్వ ఉద్యోగంగా ప్రజలకు చూపించినారని పవన్ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ, మునుపటి ప్రభుత్వం చేసిన అక్రమాలతో ప్రజల పట్ల జరిగిన మోసాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్లను, వారి సేవలను అధికారం కోసం ఉపయోగించడం, గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు చేయడం మరియు వీరిని తప్పుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించటం అత్యంత తప్పు అని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడుతున్నాయి. కనీసం వారికి ఎక్కడ నుంచి జీతాలు ఇచ్చారో కూడా ఆర్థిక శాఖ వద్ద నివేదిక లేదు. యువతను పూర్తిగా వంచించి వైసీపీ పబ్బం గడుపుకొందన్నారు. ఆయన ఈ అంశం పై చెబుతూ, ప్రభుత్వ ఉద్యోగాలకు వాలంటీర్లను ఎంపిక చేయడం వల్ల వారు ఎక్కడా జీవవ్యతిరేకంగా ఉన్నారని ఎవరూ గుర్తించలేదు.

విద్యార్థుల, యువతకు గౌరవ వేతనాల హామీ

పవన్ కళ్యాణ్, తాను వాలంటీర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతానని హామీ ఇచ్చారు. ఇది వాస్తవానికి, ఏపీ రాజకీయాల్లో నిజమైన మార్పు తీసుకురావాలని సంకల్పంగా ఉన్న పవన్ కళ్యాణ్, జనానికి సంక్షేమం తీసుకురావాలని కసితో ఉన్నారు. ఇప్పటికీ, వారిని మోసం చేసే పద్దతులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంవల్లనే వాలంటీర్లకు ఎలాంటి స్థిరమైన ఉద్యోగ అవకాశాలు, మరియు పెంచిన జీతాలు సరైన చెల్లింపులతో ఇచ్చే విషయాలు పూర్తిగా తొలగిపోయాయి. ఇక, యువతకు మరోసారి మోసం జరగకుండా, తాము ఏం చేయాలో నిర్ణయించుకుంటారు. అని పవన్ అన్నారు.

# ఆ టీచర్లకు న్యాయం చేయండి.. రాష్ట్రపతి జోక్యం కోరుతూ రాహుల్ లేఖ

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమబెంగాల్‌లో 2016లో నిర్వహించిన టీచర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈనెల 3న సుప్రీంకోర్టు సమర్థించడంతో 25,000 మందికి పైగా టీచర్లు, సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయారు. ఈ విషయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యం చేసుకోవాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి ఆయన లేఖ రాశారు. సక్రమమైన రీతిలో ఎంపికైన టీచర్లను విధుల్లో కొనసాగేలా చూడాలని, వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతిని కోరారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ రద్దు చేయడంతో వేలాది మంది అర్హులైన టీచర్లు ఉపాధి కోల్పోయినట్టు శిక్షక్ శిక్షకా అధికార్ మంచ్ ప్రతినిధులు తన దృష్టికి తెచ్చారని, రాష్ట్రపతి జోక్యం కోరుతూ లేఖ రాయాల్సిందిగా తనకు విజ్ఞప్తి చేశారని రాహుల్ ఆ లేఖలో పేర్కొన్నారు. మంచ్ ప్రతినిధుల విజ్ఞాపన పత్రం ప్రతిని కూడా రాహుల్ రాష్ట్రపతికి రాసిన లేఖకు జత చేశారు. టీచర్ల నియామక ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని గుర్తిస్తూ నియామక ప్రక్రియ చెల్లదని కోల్‌కతా హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు ఏప్రిల్ 3న సమర్థించింది. దీంతో టీచర్లు, సిబ్బంది ఉద్యోగాలు



కోల్పోవాల్సి వస్తోంది. వారి ఆశలన్నీ అడియాశలయ్యే దశలో ఉన్నారు" అని రాహుల్ పేర్కొన్నారు. కొందరు అభ్యర్థులు సహజ ప్రక్రియలో ఎంపికయ్యారని, మరి కొందరు అనుచిత మార్గాల ద్వారా ఎంపికయ్యారని రెండు తీర్పుల్లోనూ (హైకోర్టు, సుప్రీంకోర్టు) ఉందని, అయితే రిక్రూట్‌మెంట్ ప్రక్రియతో కళంకితులతో పాటు, నిష్కళంకితులు కూడా ఉద్యోగాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. రిక్రూట్‌మెంట్‌లో ఎలాంటి అవకతవకలు జరిగినా ఖండించాల్సిందేనని, ఇందుకు పాల్పడిన వారికి శిక్షించాలని, అయితే సక్రమ రీతిలో ఎన్నికైన టీచర్లను సైతం కళంకిత టీచర్లతో సమానంగా శిక్షించడం తీవ్ర అన్యాయం చేయడం అవుతుందని రాహుల్ ఆ లేఖలో రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు.

కళంకిత టీచర్లు సైతం సుమారు పదేళ్లుగా సేవలందిస్తున్నారని రాహుల్ గుర్తు చేశారు. టీచర్లందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం వల్ల లక్షలాది మంది పాఠశాలల్లో విద్యార్థులకు చదువు చెప్పే వాళ్లు లేకుండా పోతారని, పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఇది శరాఘాతం అవుతుందని తెలిపారు. "మేడమ్... మీరు గతంలో టీచర్‌గా కూడా పనిచేశారు. టీచర్లు, వారి కుటుంబాలు, విద్యార్థుల కష్టాలు మీకు తెలియనివి కావు. వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో సరైన రీతిలో ఎంపికైన వారిని విధుల్లో కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని మిమ్మల్ని కోరుతున్నాను" అని రాష్ట్రపతికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు.

# డెహ్రాడూన్ లో రెండో రోజు చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

టంగుటూరు (ప్రకాశం) నివాస్ న్యూస్ ప్రతినిధి డెహ్రాడూన్ లో రెండో రోజు చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం పాల్గొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పి - 4 పై మంత్రి డోలా ప్రజెంటేషన్ ఇచ్చారు. పి - 4 ప్రజెంటేషన్ ని ఆసక్తిగా ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ. సిఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు పింఛన్ అందిస్తున్నామన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం పేదలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీ ప్రభుత్వం ఇస్తోందన్నారు. వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు



గుర్తింపు కార్డులు ఇస్తున్నామన్నారు. రూ.143 కోట్లతో సంక్షేమ హాస్టల్లో మరమ్మతులు చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యామిత్ర కిట్ల స్టాక్ పాయింట్ తనిఖీ

మార్కాపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యామిత్ర కిట్ల స్టాక్ పాయింట్‌ను ఆ శాఖ రాష్ట్ర పరిశీలకులు, సమగ్ర శిక్ష సిఎంఒ పుల్లట సురేష్‌కుమార్ సోమవారం అకస్మిక తనిఖీ చేపట్టారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యామిత్ర కిట్ల అందజేయనున్నారు. ఈ తనిఖీలో ఎంఇఓ-2, విద్యామిత్ర మండల స్టాక్ ఇన్‌చార్జి కె.శర్వాని కూడా ఉన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకష్ణ విద్యార్థి మిత్ర కిట్లను భద్రపరిచేందుకు మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని ఆరు గదులను ఏర్పాటు చేశారు. స్టాక్ పాయింట్లలో భద్రతా, ఇతర విషయాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అందజేయనున్నారు. స్టాక్ పాయింట్‌లో విద్యార్థులకు పంపిణీ చేయనున్న పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు, బ్యాగ్‌లు తదితరాలు అందుబాటులో ఉంచనున్నారు. స్టాక్ పాయింట్‌పై పరిశీలకులు సురేష్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ పాయింట్‌లో సిసి కెమెరాలు అమర్చడంతో భద్రతకు ఢోకా లేదన్నారు. తనిఖీ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, సిఆర్‌పి సతీష్, ఉపాధ్యాయులు ఒద్దుల వీరారెడ్డి, జివిఎల్ రమేష్‌బాబు, నరసింహ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

# ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు

టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.



# బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్

డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ - మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా- డెనిమ్ మినీ షార్ట్లను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె -ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్ట్రన్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లపుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు



ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ- షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్- పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.

## నివాస్ న్యూస్ సినిమా

# ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.